JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి | శుక్రవారం 20-02-2026

Medchal - Malkajgiri | Friday 20-02-2026

Follow: jayabherinews

సంపుటి : 02 | సంచిక : 265

పేజీలు : 8 | వెల : 5

Vol. 02 | Issue 265 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?

సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?

మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..

డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...

"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889 call me

jayabheripaper@gmail.com



# భారత్ ఏఐ విప్లవాన్ని నడిపిస్తోంది



- భారత్ ఏఐ విప్లవాన్ని నడిపిస్తోంది
- పారదర్శకమే అన్నింటిలోనూ కీలక కవచం
- ఏఐ సదస్సులో మాట్లాడిన ప్రధాని మోదీ

జయభేరి, న్యూఢిల్లీ:

ఒక ఆశ్చర్యకరమైన విషయం ఉంది. ప్రపంచంలో ఎన్నో సంపన్న దేశాలు ఏఐ టెక్నాలజీ విషయంలో వెనక్కి ఉన్నాయి. కానీ అంతంతమాత్రం అభివృద్ధి చెందిన భారత్..దూసుకెళ్తోంది. ఏఐని కేంద్రం బలంగా ముందుకు తీసుకెళ్తోంది. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 నాలుగో రోజు ఫిబ్రవరి 19న ప్రధాని

...మిగతాది 2 లో



# ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్

ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సారథ్యంలో, కాంగ్రెస్ అగ్రనేత... లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కేసీ వేణుగోపాల్ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యాం. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన కార్యచరణ, రెండేళ్ల ప్రజా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు, ఇటీవల గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సాధించిన ఫలితాల పై సుదీర్ఘంగా చర్చించాం. వ్యవసాయరంగంలో తెలంగాణ రైతులు సాధిస్తున్న విజయాలు, దేశంలోనే ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిన విధానం గురించి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల గురించి రాహుల్ గాంధీ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు.

- రాహుల్ గాంధీ, ఖర్గేలతో సీఎం రేవంత్ భేటీ

జయభేరి, న్యూఢిల్లీ:

ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సారథ్యంలో, కాంగ్రెస్ అగ్రనేత... లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణు గోపాల్ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యాం. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన కార్యచరణ, రెండేళ్ల ప్రజా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు, ఇటీవల గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సాధించిన ఫలితాల పై సుదీర్ఘంగా చర్చించాం. వ్యవసాయరంగంలో తెలంగాణ రైతులు సాధిస్తున్న విజయాలు, దేశంలోనే ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిన విధానం గురించి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల గురించి రాహుల్ గాంధీ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు. తెలంగాణ అభివృద్ధి పథాన్ని మరింత వేగవంతం చేయాలనే దృఢ సంకల్పంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సహచరులు, రాష్ట్ర సీనియర్ నాయకులతో కలిసి న్యూఢిల్లీలో పార్టీ జాతీయ నాయకత్వాన్ని కలిశారు. ముఖ్యమంత్రి రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఏఐసీసీ అధ్యక్షులు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర అభివృద్ధిపై చర్చించింది. ప్రధానంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్,

...మిగతాది 2 లో



# ఈనెల 26 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీ ఖరారైంది ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026, 27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఈసారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బడ్జెట్ లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ లో బడ్జెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# తెలంగాణలో మహిళలకు రూ.2,500, పించన్ల పెంపు

జయభేరి, హైదరాబాద్ :



సీఎం రేవంత్ మరో ఎన్నికల హామీ అమలు దిశగా కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ ఏర్పాటు అయిన తరువాత వరుసగా పథకాలను అందిస్తున్నారు. ఇప్పుడు, పెండింగ్ లో ఉన్న రెండు పథకాలను అమలుకు సిద్ధమవుతున్నారు. మహిళలకు రూ 2, 500, పెన్షన్లు 4 వేలకు పెంపు పైన ప్రకటనకు తుది కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ప్రకటన దిశగా చర్చలు సాగుతున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్నాయి. 28న 2026, 27 వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఈసారి సభను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖలవారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.



# కొత్త పార్టీపై కవిత కీలక ప్రకటన

- తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం

...మిగతాది 2 లో

# పిల్లలను వదిలేసి.. ప్రియుడు దగ్గరకు వెళ్లి



...మిగతాది 2 లో



# రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- అక్రమ కేసులు పెడుతున్న పోలీసు అధికారులను వదిలి పెట్టబోం : హరీష్‌రావు హెచ్చరిక

జయభేరి, ఆదిలాబాద్, ఫిబ్రవరి 19 :

ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## భారత్ ఏఐ విప్లవాన్ని నడిపిస్తోంది

నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. "భారత్ ఏఐ విప్లవానికి కేవలం భాగస్వామి కాదు, దాన్ని నడిపిస్తోంది, ఆకృతిని ఇస్తోంది. ఏఐ మెషీన్‌లను తెలివైనవి చేస్తోంది, కానీ మానవ సామర్థ్యాలను ఎక్కువగా పెంచుతోంది. ఈసారి వేగం అపూర్వం, స్కేల్ అనుకోనిది. ఇదివరకు టెక్నాలజీ ప్రభావం దశాబ్దాలు పట్టేది. ఇప్పుడు మెషీన్ లెర్నింగ్ నుంచి లెర్నింగ్ మెషీన్‌ల వరకు ప్రయాణం వేగంగా, లోతుగా, విస్తృతంగా ఉంది" అని ప్రధాని మోదీ అన్నారు. పారదర్శకమే అన్నింటిలోనూ కీలక కవచం అన్న మోదీ.. ఏఐ విషయంలోనూ అది చాలా అవసరం అన్నారు. ఏఐపై తొలినాళ్లలో అనేకం సందేహాలు ఉండేవనీ.. ఇప్పుడు యువత దాన్ని బాగా ఉపయోగిస్తోందని ఆయన అన్నారు. ఏఐ సదస్సు.. యువతలో కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందన్న మోదీ.. భారత్ ప్రపంచంలో అతి పెద్ద టెక్ పూల్‌కు కేంద్రం అన్నారు. "మన దేశం కొత్త టెక్నాలజీని తయారు చేస్తుంది, త్వరగా అనుసరిస్తుంది" అని మోదీ తెలిపారు. "ఏఐని ప్రజాస్వామికం చేయాలనీ, మానవులు డేటా పాయింట్‌లుగా మారకూడదనీ, "బిగ్ విజన్‌తో బిగ్ రెస్పాన్సిబిలిటీ" తీసుకోవాలని" మోదీ పిలుపునిచ్చారు. న్యూక్లియర్ ఎనర్జీ ఉదాహరణ ఇచ్చి, ప్రస్తుత తరం ఏఐని భవిష్యత్ తరాలకు ఎలా అందించాలో ఆలోచించాలన్నారు. మోదీ చేసిన ఈ ప్రసంగాన్ని లైవ్‌గా రీజినల్ భాషల్లో, సైన్ లాంగ్వేజ్‌లో డబ్ చేసి అందరికీ అందుబాటులో ఉంచారు. ఇందుకు ఏఐ టెక్నాలజీని వాడారు. ఈ సదస్సు ఫిబ్రవరి 16న మొదలైంది. 20 వరకు కొనసాగుతుంది. ఐతే.. మరో రోజు పొడిగించారు. 21 వరకూ ఉంటుంది. ఓపెనింగ్ సెషన్‌లో ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్, అమెరికా సెక్రటరీ జనరల్ అంటోనియో గుటెరెస్‌లతో పాటు ప్రపంచ టెక్ సీఈఓలు పాల్గొన్నారు. ఈ సదస్సులో మధ్యాహ్నం 12 గంటల నుంచి లీడర్స్ ప్లీనరీ జరుగుతుంది. ఇందులో ఏఐ గవర్నెన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అంతర్జాతీయ సహకారంపై చర్చిస్తారు. సాయంత్రం 5:30 నుంచి CEO రౌండ్‌టేబుల్ సమావేశం ఉంటుంది. ఇందులో గూగుల్, ఓపెన్‌ఏఐ, టాటా, రిలయన్స్ సీఈఓలు పాల్గొంటారు. తర్వాత కీనోట్‌స్‌ని సామ్ ఆల్ట్‌మన్ (ఓపెన్‌ఏఐ), డెన్నిస్ హసాబిస్ (గూగుల్ డీప్‌మైండ్), ముకేష్ అంబానీ వంటి వారు ఇస్తారు.

## ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్

దాని వ్యూహాత్మక రోడ్మ్యాప్పై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, కీలక వాగ్దానాల అమలు, విధానపరమైన నిర్ణయాలు, అభివృద్ధి పురోగతి, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు, నిర్మాణాత్మక సంస్కరణలపై అధిష్ఠానానికి సమగ్రంగా వివరించారు. సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి ఉన్న అంకితభావాన్ని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. డిసెంబర్ 2023లో 'ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం' కొలువుదీరినప్పటి నుంచి మహిళలు, రైతులు, యువత సాధికారత కోసం చేపట్టిన విప్లవాత్మక చర్యలను నాయకత్వానికి వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, జిల్లాలు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి లభిస్తున్న విశేష ప్రజా మద్దతు, తదితర అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జాతీయ నాయకత్వం ఇచ్చిన మార్గదర్శకత్వం తెలంగాణ సమగ్ర, సమాన అవకాశాల అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రివర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్త పార్టీపై కవిత కీలక ప్రకటన

బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని, సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

## రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు. అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో తమ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారని, అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## మా స్థలాలు ఇవ్వం..

- మూసి బాధితులు

జయభేరి, హైదరాబాద్ :

రూ.5000 కోట్లతో మూసీ నది ఒడ్డున భారీ గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం ఈసి, మూసీ నదుల సంగమం వద్ద ఉన్న పది ఎకరాల భూసేకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది. మూసీ నది ఒడ్డున గాంధీ విగ్రహ ప్రతిపాదనపై అక్కడి స్థానికులు మండిపడుతున్నారు. వివిధ మాధ్యమాలలో తమ గొంతు వినిపిస్తున్నారు. బాధితులు మాట్లాడుతూ గాంధీ విగ్రహం కావాలంటే రేవంత్ రెడ్డి ఇంటి దగ్గర పెట్టుకోమని చెప్పండి. కష్టపడి పైసా పైసా కూడాబెట్టి మేము ఇల్లు కట్టుకుంటే మీ ఇష్టప్రకారం ఖాళీ చేయండి అంటే ఎలా ప్రశ్నించారు. మీరు మూసీని సుందరీకరణ చేసుకోడానికి 450 కుటుంబాలను రోడ్డు మీద పడేస్తాను అంటే మేము ఎక్కడికి వెళ్ళాలి. ప్రభుత్వమే ఇలా చేస్తే మేము ఇంక ఎవరికి చెప్పుకోవాలని అన్నారు. గాంధీ ఏమైనా నాకు విగ్రహం కావాలని అడిగారా.. మీ గొప్పల కోసం మీరు చేసి మమ్మల్ని రోడ్డు మీద పడేస్తాను అంటే అది ఎక్కడి న్యాయం. మేము 14 సంవత్సరాల నుండి ఇక్కడ ఉన్నాము.. మీరు ఏమైనా చేసుకోండి ఇక్కడ నుండి వెళ్ళము. ఇన్ని సంవత్సరాల నుండి కూడా ఈఎంఐ కడుతున్నాము, ఇప్పుడు ఇంకో దగ్గరికి పోయినా మళ్లీ ఈ ఈఎంఐ కట్టి, ఆ ఈఎంఐ మేము కట్టలేమని అన్నారు. గాంధీ విగ్రహం కోసమని మొత్తం తీసేస్తామంటే మేము ఒప్పుకోమని అన్నారు. లోన్ క్లియర్ అయి ఇల్లు మాకు వచ్చిందని సంతోషించేలోపే.. పేపర్లో గాంధీ విగ్రహం కోసం మా ఇల్లు ఖాళీ చేపిస్తున్నామని వచ్చింది. మాకు కనీసం నోటీసులు ఇవ్వలేదు, మేము పేపర్లో చూసి విషయాన్ని తెలుసుకున్నాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 400లకు పైగా కుటుంబాలను రోడ్డున పడేయాలని చూస్తుంది. ఇక్కడ అందరూ ప్రభుత్వ ఉద్యోగులే ఉన్నారు.. మేమైతే భయపడి ఫైట్ చేయమనుకొని మమ్మల్ని బ్లాక్మెయిల్ చేసి ఖాళీ చేయిస్తున్నారు. ఇది ప్రభుత్వ భూమి కూడా కాదు.. పక్కా పట్టా ఉన్న ప్రైవేట్ స్థలం ఇది. గాంధీ విగ్రహం కావాలంటే కట్టుకోండి అంతే కానీ దానికోసం మా ఇల్లు ఇవ్వండి అంటే ఇవ్వమని అన్నారు.

# డిజిటల్ ఇండియా చట్టం




ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగం పెను సవాలుగా మారుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. మైనర్లు లేదా చిన్న పిల్లలు సోషల్ మీడియాకు బానిసలవుతున్నారనే ఆందోళనల నేపథ్యంలో వయస్సు ఆధారిత పరిమితులువిధించే అంశంపై ప్రభుత్వం తీవ్రంగా చర్చిస్తోంది. ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. పిల్లల మానసిక ఆరోగ్యం, ఆన్‌లైన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన సూచించారు. సోషల్ మీడియా వేదికలు యువతపై చూపిస్తున్న ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా వంటి దేశాలు ఇప్పటికే 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించే దిశగా చట్టాలు చేశాయి. భారత్‌లో కూడా ఇటువంటి నిబంధనలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. "పిల్లల భద్రత విషయంలో మేము రాజీ పడము. సోషల్ మీడియా వాడకానికి కనీస వయస్సు ఎంత ఉండాలనే దానిపై వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నాము. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు కానీ, లోతైన చర్చలు మాత్రం జరుగుతున్నాయి" అని స్పష్టం చేశారు. చిన్న వయస్సులోనే సోషల్ మీడియాకు అలవాటు పడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, సైబర్ బుల్లింగ్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అశ్లీల కంటెంట్ లేదా హానికరమైన గేమింగ్ యాప్‌లు పిల్లల దారి మళ్లిస్తున్నాయని తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రస్తుతం చాలా సోషల్ మీడియా సంస్థలు 13 ఏళ్లు నిండిన వారు ఖాతా తెరవవచ్చని చెబుతున్నప్పటికీ, వయస్సును ధృవీకరించే బలమైన వ్యవస్థలు లేవు. దీనివల్ల పదేళ్ల లోపు పిల్లలు కూడా తప్పుడు వివరాలతో లాగిన్ అవుతున్నారు. ప్రభుత్వం తీసుకురాబోయే కొత్త నిబంధనల వల్ల 'ఏజ్ వెరిఫికేషన్' ప్రక్రియ మరింత కఠినతరం కానుంది. అమెరికా, యూరోపియన్ దేశాల్లో కూడా సోషల్ మీడియా (సంస్థలపై కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు పిల్లల డేటాను ఎలా సేకరిస్తున్నాయి? వారికి ఎటువంటి కంటెంట్‌ను చూపిస్తున్నాయి? అనే దానిపై నిఘా పెరిగింది. భారత్ కూడా ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది. ప్రతిపాదిత 'డిజిటల్ ఇండియా చట్టం' లో భాగంగా సోషల్ మీడియా సంస్థలకు జవాబుదారీతనాన్ని పెంచాలని కేంద్రం యోచిస్తోంది. ప్రభుత్వం కేవలం నిషేధాలకే పరిమితం కాకుండా, డిజిటల్ అక్షరాస్యతను పెంచడంపై కూడా దృష్టి సారిస్తోంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు తమ అల్గారిథమ్‌లను మార్చుకోవాలని, పిల్లలకు హాని కలిగించే కంటెంట్ రాకుండా చూడాలని మంత్రి సూచించారు. ఒకవేళ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించే అవకాశం కూడా ఉంది. అయితే ఈ ప్రక్రియలో ఇంటర్నెట్ స్వేచ్ఛకు, గోప్యతకు భంగం కలగకుండా చూడటం కూడా ప్రభుత్వానికి ఒక సవాలుగా మారింది. మొత్తానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా ప్రపంచంలో కలకలం రేపుతున్నాయి. డిజిటల్ ఇండియా చట్టం భారతదేశం నుండి దాని మొత్తం చరిత్రలో వెలువడే అత్యంత ముఖ్యమైన ఐటీ చట్టం అవుతుంది మరియు రాబోయే దశాబ్దం లేదా రెండు దశాబ్దాల పాటు మొత్తం దేశం యొక్క డిజిటల్ చట్టాలను సమర్థవంతంగా నియంత్రిస్తుంది. ఈ కొత్త చట్టంతో, దేశం తన డిజిటల్ చట్టాలను భవిష్యత్తుకు అనుగుణంగా మార్చుకోవాలని మరియు వ్యాపారాలు ప్రపంచ స్థాయిలో పోటీ పడటానికి వీలు కల్పించాలని ఆశిస్తోంది. అదనంగా, డిజిటల్ ఇండియా చట్టం యొక్క ముసాయిదా రూపకల్పనలో అనేక మంది వాటాదారులను (పౌరులను) పాల్గొనడానికి మరియు సంప్రదించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నించింది, దీని నియమాలు మరియు చట్టం కనీసం వచ్చే దశాబ్దం పాటు దేశంలో సమగ్ర ఐటీ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేసేలా చూసుకోవాలి. అయితే, అంతిమ లక్ష్యం పౌరుల గోప్యతా హక్కుల కోసం బలమైన చట్టాలను నిర్ధారించడం మరియు ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించడం మాత్రమే కాదు డిజిటల్ ఇండియా చట్టం భారతీయ వ్యాపారాలకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి మరియు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా దేశాన్ని ప్రపంచవ్యాప్త డిజిటల్ పవర్‌హౌస్‌గా మార్చడానికి రూపొందించబడింది. డిజిటల్ ఇండియా చట్టం చుట్టూ కేంద్రీకృతమై, భారతదేశం 2026 నాటికి ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థను సాధించగలదని చంద్రశేఖర్ విశ్వసిస్తున్నారు. భారత పార్లమెంటు నవంబర్ 2022లో ప్రతిపాదించబడిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2022 తో పాటు డిజిటల్ ఇండియా చట్టాన్ని అమలు చేయాలని యోచిస్తోంది . ఈ రెండు చట్టాలు ఒకదానికొకటి కలిసి పనిచేస్తాయి, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు భారతదేశంలో వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేయడంపై మాత్రమే దృష్టి సారిస్తుంది. 2000 నాటి ఐటీ చట్టం చాలా కాలం చెల్లినది మరియు దాని ప్రారంభంలో "ఇంటర్నెట్" గురించి దాదాపుగా ప్రస్తావించబడలేదు. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న దేశం అనే స్థాయికి చేరుకుంటున్నందున, , కానీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు మాత్రమే నిర్వచించబడిన నియమాలు ఉన్నాయి. సమాచార భాగస్వామ్యాన్ని సులభతరం చేసే లేదా ఆన్‌లైన్ సేవలను అందించే ఏదైనా కంపెనీ లేదా ప్లాట్‌ఫారమ్‌ను మధ్యవర్తులు అంటారు. ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను "స్వచ్ఛమైన మధ్యవర్తులు"గా వర్గీకరించారు మరియు కలిసి సమూహం చేశారు. మూడవ పక్షాల నుండి ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారం లేదా ఇతర కంటెంట్ ఉల్లంఘనలకు సంబంధించి ఆన్‌లైన్ మధ్యవర్తులకు "సేఫ్ హార్బర్" రోగనిరోధక శక్తిని తొలగించడంగతంలో, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వంటి ఆన్‌లైన్ మధ్యవర్తులకు "సేఫ్ హార్బర్" చట్టపరమైన రోగనిరోధక శక్తి ఇవ్వబడింది, వారి సంబంధిత ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేయబడిన మూడవ పక్ష కంటెంట్‌పై వారికి ఎటువంటి నియంత్రణ లేనందున వాటిని సమర్థవంతంగా రక్షించింది. అయితే, మధ్యవర్తులకు రోగనిరోధక శక్తి ఇవ్వబడినందున, వారికి మూడవ పక్ష కంటెంట్ యొక్క నియంత్రణ లేదు, ఇది తరచుగా వాస్తవ తనిఖీ లేకపోవడం మరియు కంటెంట్ ఉల్లంఘనలను తొలగించకపోవడానికి దారితీస్తుంది. డిజిటల్ ఇండియా చట్టం ప్రకారం, ప్రతి మధ్యవర్తి వర్గం కొత్త నిబంధనలకు లోబడి ఉంటుంది, డిజిటల్ ఇండియా చట్టం కింద సైబర్ బెదిరింపు, వంచన, గుర్తింపు దొంగతనం , మోసం, డాక్సింగ్ మరియు హానికరమైన అనధికార వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటి కొత్త రకాల సైబర్ నేరాలను కొత్త క్రిమినల్ నేరాలుగా వర్గీకరించాలని ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రిత్వ శాఖ యోచిస్తోంది . గతంలో, ఈ నేరాలకు జరిమానాలు విధించేవారు మరియు ఐటీ చట్టం ద్వారా నేరంగా పరిగణించబడలేదు. డిజిటల్ స్థలం (బిగ్ టెక్) యొక్క గుత్తాధిపత్యాన్ని తొలగించడంమరియు స్థానిక స్టార్టప్‌ల నుండి న్యాయమైన పోటీని మరియు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అనుమతించడం. పెద్ద యాడ్‌టెక్ కంపెనీలను నియంత్రించే ఇలాంటి సందర్భంలో, డిజిటల్ ఇండియాప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం కోట్లాది మంది భారతీయ విద్యార్థులు, యువత భవిష్యత్తుపై ప్రభావం చూపనుంది. తల్లిదండ్రులు, విద్యావేత్తలు మాత్రం ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేయడాన్ని స్వాగతిస్తున్నారు.



## అర్థం కానీ పవన్ వ్యూహం

జయభేరి, కాకినాడ, ఫిబ్రవరి 19 :

జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వచ్చి తన గ్రాఫ్ తగ్గించుకుంటున్నట్లే కనపడుతుంది. ప్రశ్నించాలని రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కల్యాణ్ ఆయన ప్రశ్నించడమే మానేశారని సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం జగన్ ఓటమి కోసమే పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారా? లేక ఆయన ముఖ్యమంత్రి కావడానికి వచ్చారా? అని జనసైనికులే ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ పవన్ కల్యాణ్ పై ఇంతకు ముందు ఫైర్ కనిపించడం లేదని పోస్టు చేస్తున్న వీడియోలు ఇందుకు నిదర్శనం. పార్టీ నేతల నుంచి అభిమానుల వరకూ పవన్ కల్యాణ్ వ్యూహం ఎవరికీ అర్థం కాకుండా ఉంది. మరొకవైపు జగన్ ను ఓడించాలంటే మనం సీట్లు త్యాగం చేయాల్సిందేనని ఇప్పటి నుంచే చెబుతున్న హితోక్తులు కూడా వారిని కలవరపెడుతున్నాయి. జగన్ ను ఓడించడానికి అయితే రాజకీయాల్లోకి రావడం ఎందుకన్న ప్రశ్న కాపు సామాజికవర్గం నుంచి వస్తుంది. తొలిసారి కాపు సామాజికవర్గం నుంచి ఒక వ్యక్తి ముఖ్యమంత్రి అయితే చూడాలనుకున్నామని, కానీ పవన్ కల్యాణ్ మాటలను చూస్తుంటే ఆయన ఎప్పటికీ సీఎం పదవి కోరుకోవడం లేదని అర్థమవుతుందన్న అభిప్రాయం ఎక్కువ మందిలో వినిపిస్తుంది. మరొకవైపు కాపు సామాజికవర్గం సమస్యలపై కూడా ఆయన మాట్లాడకపోవడాన్ని వారు తప్పుపడుతున్నారు. కాపు రిజ్వేషన్లు అమలు చేయించడం, కాపు కార్పొరేషన్ కు నిధులు కేటాయించి పేదలైన కాపు కుటుంబాలను ఆదుకునే పనికి కూడా పవన్ కల్యాణ్ చేపట్టడం లేదన్న విమర్శలున్నాయిఈ నేపథ్యంలో క్రమేపీ పవన్ కల్యాణ్ గ్రాఫ్ ఇటు కాపు సామాజికవర్గంలోనూ అటు పార్టీ క్యాడర్ లోనూ పోతుంది. మరొకవైపు ఆయన సినీ అభిమానులు మాత్రం చెక్కు చెదరకుండా ఉన్నారు. నియోజకవర్గాల్లో తమకు విలువ లేకుండా చేస్తున్నారని చెప్పినా పవన్ వినిపించుకోవడం లేదని, తాము తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని జనసేన ద్వితీయ శ్రేణి నేతలు కూడా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే జనసేనలో చాలా మంది సైలెంట్ అయ్యారు. పవన్ కల్యాణ్ వ్యూహం తమకు అర్థమయిందని, కేవలం జగన్ ఓడించడానికి మాత్రమే రాజకీయాల్లోకి వచ్చారని, తాను ముఖ్యమంత్రి కావడానికి రాలేదన్నది స్పష్టంగా కనిపిస్తుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. కానీ పవన్ కల్యాణ్ ను అభిమానించే వారు మాత్రం ఆయన ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశ్యంతోనే అనుభజ్ఞుడైన చంద్రబాబుకు మద్దతిస్తున్నారని, అందుకే తగ్గుతున్నారని అంటున్నారు.

## పిల్లలను వదిలేసి.. ప్రియుడు దగ్గరకు వెళ్లి



జయభేరి, తిరుపతి, ఫిబ్రవరి 19 :

సోషల్ మీడియా పరిచయాలు ఎలాంటి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయో మనం రోజూ చూస్తూనే ఉన్నాం. అనైతిక సంబంధాలు, అసాంఘిక పనులకు సోషల్ మీడియాను మాధ్యమంగా వాడుకుంటున్నారు కొందరు. తాజాగా సోషల్ మీడియా పరిచయం ఓ వివాహితను దారి తప్పేలా చేసింది. పెళ్లై, పిల్లలున్న వివాహిత సోషల్ మీడియా మాయలో పడింది. ఏపీలో పరిచయం అయిన వ్యక్తిని నమ్మి.. అతని ప్రేమలో మునిగిపోయింది. కానీ ఆ నమ్మకంలో చేసిన తప్పు.. చివరకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. వివరాల్లోకి వెళ్తే.. జార్ఖండ్‌కు చెందిన 30 ఏళ్ల వివాహితకు ఇన్ స్టాగ్రామ్‌లో ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇద్దరు గంటల కొద్దీ చాటింగ్‌లో మునిగితేలారు. ఆపై ఆడియో, వీడియో కాల్స్ కూడా నడిచాయి. వారిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగింది.

తనను ధనవంతుడిగా, అనుభవం ఉన్న వ్యాపారవేత్తగా పరిచయం చేసుకున్న ఆ వ్యక్తి మాటలను ఆమె పూర్తిగా నమ్మేసింది. భర్త, ముగ్గురు చిన్నారులను వదిలి.. ఇన్‌స్టాగ్రామ్ ప్రియుడితో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఆ మహిళ ఇంటి నుంచి పారిపోయి ఏపీ చేరుకుంది. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో తన ఆన్ లైన్ ప్రియుడ్ని కలుసుకుంది. అయితే అక్కడే అసలు నిజం బయటపడింది. తనను ధనవంతుడు అని చెప్పుకున్న వ్యక్తి వాస్తవానికి దినసరి కూలీగా పనిచేస్తున్నాడని తెలిసి ఆమె షాక్ గురైంది. తాను మోసపోయానని గ్రహించి తీవ్ర నిరాశకు లోనైంది.. ఇంతలో ఆమె కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు.

ఫోన్ సిగ్నల్, సోషల్ మీడియా వివరాల ఆధారంగా ఆమె ఉన్న ప్రదేశాన్ని గుర్తించారు. పోలీసుల జోక్యంతో మహిళను సురక్షితంగా తీసుకువచ్చారు. తల్లిదండ్రులు, బంధువులు కలిసి ఆమెకు నచ్చజెప్పడంతో చివరకు తిరిగి తన కుటుంబం వద్దకు చేరింది. ఈ ఘటనలో విశేషం ఏమిటంటే భార్య దారి తప్పినా.. భర్త మంచి మనసుతో తిరిగి ఆమెను ఏలుకునేందుకు అంగీకరించాడు. కుటుంబం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం మరో అవకాశాన్ని ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. టెక్నాలజీ దూరాలను దగ్గర చేస్తుంది. కానీ మరోవైపు చెడు సావాసాలను కూడా పరిచయం చేస్తుంది. అందుకే అప్రమత్తత అవసరం అని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలకు ఆహ్వానం

- యాదాద్రిలో వైభవంగా ధ్వజారోహణం,అగ్నిప్రతిష్ట, దేవతాహ్వానం
- నేటి నుంచే స్వామి వారి అలంకార సేవలు ప్రారంభం
- ఉదయం మత్స్యావతారం, రాత్రి శేషవాహనంపై స్వామి వారి విహారం
- ఉత్సవ రెండో రోజు శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవం కొనసాగింది.



**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 19:**

తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలకు ఆహ్వానిస్తూ ధ్వజారోహణం శాస్త్రోక్తంగా జరిగింది. గురువారం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో ఉదయం అగ్నిప్రతిష్ట,ధ్వజారోహణమును శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా ఆలయ ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు,అర్చక బృందము అత్యంత వైభవంగా నిర్వహించారు. ధ్వజపటముపై గరుడాళ్వారుని చిత్రించి, ఆరాధించి సకలోపచారములతో మేళతాళాల ధ్వజారోహణం ఉత్సవాన్ని కొనసాగించారు.



భగవానుని చిన్మదేహమే వేదమయమని,ఆ వేద స్వరూపుడు గరుత్మంతుడని ఉత్సవాల ప్రారంభ సూచకముగా ఆలయంలో ధ్వజారోహణమును నిర్వహించి వేడుకలకు సమస్త దేవతలను విచ్చేయమని వేడుకునే ప్రక్రియే ధ్వజారోహణము అని అర్చకులు వివరించారు. సాయంత్రం ఆలయంలో నిత్యారాధనల అనంతరం దేవతాహ్వానము,హవనము, భేరీపూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

### దేవతాహ్వానము..

బ్రహ్మోత్సవములలో భక్తకోటిని అనుగ్రహించు స్వామివారు దేవకోటిని అనుగ్రహించిన తీరు ఈ దేవతాహ్వానంలో చూడవచ్చని,33 కోట్ల మంది దేవరలను మంత్రపూర్వకముగా ఆహ్వానము గావించుటయే ఈ వేడుక ప్రత్యేకత అని అర్చకులు వివరించారు.

### భేరీపూజ..

భేరీ అనగా సాంప్రదాయానుసారముగా ఒక వాయిద్య సాధనము నుండి వెలువడు శబ్దమని, ఆయారాగ తాళముల మధ్య మంత్రబద్ధమైన శ్లోకములను పఠిస్తూ భేరీ తాడనం చేస్తూ వేడుకను నిర్వహిస్తారని అర్చకులు వివరించారు. భేరీనాదము వినిపించునంతవరకు సర్వవిధదోష నివారణము జరిగి ఆరోగ్యము,మానసిక ఆనందము చేకూరుతుందని, జగత్ కల్యాణ కారకమైన ఈ భేరీపూజ ద్వారా భగవానుడు తృప్తి చెంది అనుగ్రహిస్తాడని తెలిపారు.

### హవనము..

బ్రహ్మాది దేవతలకు అందజేయు హవిస్సును ఆయా దేవతా సంబంధమైన మంత్రముల చేత హవనము గావించెదరని,విశ్వశాంతి, లోకకల్యాణము కలిగించు ఈ హవనము బ్రహ్మోత్సవములలో ఉత్సవాంతము వరకు ప్రత్యేకంగా నిర్వహించెదరని తెలిపారు. ఈ ఉత్సవాలలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవాని శంకర్.

### ఉచిత వైద్య శిబిరం..

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా కొండపై ప్రధాన కార్యాలయం దగ్గర ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు చెందిన మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కొనసాగుతోంది.

### నేటి నుంచే వాహన సేవలు ప్రారంభం..

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అలంకార వాహన సేవలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. నేటి ఉదయం 9 గంటలకు మత్స్యావతార అంకార సేవ, రాత్రి 7 గంటలకు శేషవాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.



# పట్టణంలో పరిశుభ్రత పాటించాలి

- వ్యాపారులతో సమావేశమైన మున్సిపల్ ఛైర్మన్ గుండ్లపల్లి వాణి-భరత్ గౌడ్

**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 19 :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలో శుభ్రత పాటించాలని యాదగిరిగుట్ట మున్సిపల్ ఛైర్మన్ గుండ్లపల్లి వాణీ భరత్‌గౌడ్ సూచించారు. గురువారం స్థానిక వ్యాపారులు, నేతలతో మున్సిపల్ కార్యాలయంలో ఆమె సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, భక్తులకు ఇబ్బందులు లేకుండా పరిశుభ్రత పాటించాలని, ట్రాఫిక్ నియంత్రణ,ధరల నియంత్రణ చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వ్యాపారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, వైస్ ఛైర్మన్ బరిగే రమ్యరామచందర్, మున్సిపల్ కౌన్సిలర్లు బోడ రాధ సురేష్, బూడిద మధు, కాట బత్తిని స్వప్న ఆంజనేయులు, బిట్టు సరోజహరీష్, కర్రె మాధవి ప్రవీణ్, పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్, పెరబోయిన సత్యనారాయణ, సాదునేని ధనలక్ష్మి మధుకర్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, బబ్బురి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 19:**

యాదగిరిగుట్ట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని జయంతిని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి దుర్గమ్మ గుడి నుండి పాదాల మీదుగా యాదగిరిపల్లి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

### మార్కెట్ యార్డ్ ఆవరణలో..

యాదగిరిగుట్ట పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ ఛైర్మన్ గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్,వైస్ ఛైర్మన్ బరిగే రమ్యరామచందర్, మున్సిపల్ కౌన్సిలర్లు బోడ రాధసురేష్, బూడిద మధు, కాటబత్తిని స్వప్న ఆంజనేయులు, కర్రె మాధవిప్రవీణ్, పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్, పెరబోయిన సత్యనారాయణ, సాదునేని ధనలక్ష్మి మధుకర్, ముక్కెర్ల మల్లేష్‌యాదవ్, ఆరె కటిక సంఘం సభ్యులు, పలువురు నేతలు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కోయిల్ సాగర్ విద్యార్థి ఎంపిక

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బాలకృష్ణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 20 నుండి 23 వరకు జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ వాలిబాల్ పోటీలలో బాలకృష్ణ పాల్గొంటాడు. రాష్ట్రస్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీలకు బాల కృష్ణ ఎంపిక కావడంపై కోయిల్ సాగర్ గ్రామ సర్పంచ్ సందప్ప తో పాటు ప్రధానోపాధ్యాయుడు రమేష్, పి ఈ టి కనకప్ప, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.

# ఆత్మగౌరవానికి స్ఫూర్తి ప్రదాత ఛత్రపతి శివాజీ మహారాజ్

- తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కేశం పేట్
- పాపిరెడ్డిగూడ గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమం



**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 19 :**

ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేశంపేట్ మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ... దార్శనిక నాయకుడు, అసాధారణ నిర్వాహకుడు, వ్యూహాత్మక ఆలోచనాపరుడు స్వరాజ్య విజేతకు మనం గౌరవంగా నమస్కరిస్తాము. ఆయన ధైర్యం మనకు స్ఫూర్తినిస్తుంది, ఆయన పాలన మనల్ని నడిపిస్తుంది. ఆయన న్యాయం ఆత్మగౌరవ స్ఫూర్తి మన సమాజాన్ని బలోపేతం చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, ఉపసర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, తాండ్ర రమేష్‌రెడ్డి, పర్వతాలు, నర్సింలు, యాదయ్య, కే నర్సింలు, వార్డ్ మెంబర్స్, సురేష్, నందు, రవి, శ్రీను, నరేందర్, ప్రవీణ్, చిన్న, ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ మెంబర్స్, గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులా..!

- అక్రమ కేసులకు భయపడేది లేదు
- ఎంపీటీసీల ఫోరం రాష్ట కార్యనిర్వాహణ అధ్యక్షులు దేవి రవీందర్

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 19 :**



ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షులు దేవి రవీందర్ మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఎన్నో అక్రమ కేసులు ఎదుర్కొని రాష్ట్రసాధనలో ముందుండి పోరాడిన వారమని, ఇప్పుడు కూడా ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అనుమతులు తీసుకుని ప్రచారం నిర్వహించడానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులపై దాడులకు దిగడం, తిరిగి వారిపైనే కేసులు నమోదు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ఎన్నికల హామీలను అమలు చేయకుండా అధికార దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని అయినప్పటికీ ప్రజల కోసం తమ పోరాటం ఆగదని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పదేళ్ల పాలనలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులపై ఎన్ని కేసులు నమోదయ్యాయో, ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత బిఆర్ఎస్ నాయకులపై ఎన్ని కేసులు పెట్టించారో బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అరాచకాలు సృష్టిస్తూ అక్రమ కేసులు పెట్టడమే చేస్తున్నదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కిరణ్ కుమార్ చారి, బచ్చలి మైపాల్, నర్సింహారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు నగేష్, శివకుమార్, భాస్కర్, రామ్ రెడ్డి, పెంటారెడ్డి, రాజు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మండలం మదిగట్లలో గురువారం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి గ్రామస్తులకు జిఎంఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడవరోజు కొనసాగుతున్న శిక్షణ తరగతులు




**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 19 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు మూడవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లెంకల గీతారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలను అభివృద్ధిపరిచి అనేక అంశాల గురించి నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామానికి వచ్చే నిధులతో చేయవలసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, ఎండి అల్తాఫ్, పవన్ కుమార్, గణేష్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలు



**జయభేరి, దేవరకొండ :**

ఆర్టీసీ డిపోలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలు డిపో మేనేజర్ విజయకుమారి అందజేశారు. ఈ సందర్భంగా ప్రయాణికుల పట్ల మర్యాద, అంకితభావంతో ఓపిక, సహనంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, పురస్కారాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి డిపోకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. డిపోలో పనిచేస్తున్న అందరి సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, వెల్ఫేర్ ఫోర్డ్ మెంబర్స్ పాపరాజు, సమద్, కార్మికులు, పాల్గొన్నారు.

# కూన ఎల్లమ్మ మృతి బాధాకరం

- కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు

**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామం సమైక్య నగర్ కాలనీ కి చెందిన కూన ఎల్లమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం గొల్లపల్లి సమైక్య నగర్ కాలనీ వద్ద ఎల్లమ్మ మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట జక్కుల బాస్కర్,అనంతుల పెద్ద మల్లేష్,నక్కనగోని నాగరాజు,కూన మహేందర్,కూన వెంకటయ్య,కూన జంగయ్య,కూన రాములు,కూన వెంకటయ్య, జక్కుల సత్తయ్య, కూన యాదయ్య,శివర్ల రామకృష్ణ, నక్కనగోని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తీరనున్న పేదల సొంతింటి కల

- అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు
- మార్చి నెలలో డబల్ బెడ్ రూముల పంపిణీ
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటన
- డబుల్ బెడ్ రూమ్ లను అధికారుల బృందంతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్

జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 19 :



గత ప్రభుత్వం నిర్మించింది కానీ అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు పంచలేదు! మరో ప్రభుత్వం ఇప్పటిదాకా స్పందించలేదు! దీనితో భారీ ఎత్తున రెండు పడకల ఇల్లు నిర్మించినప్పటికీ అందుకోలేని పరిస్థితి. ఇకనైనా ఎలాంటి జాప్యం లేకుండా పేదలకు వారి స్వప్నాలను సాకారం చేయాలి అన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శరవేగంగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేశారు. అక్కడ ఉన్న సమస్యలను మురుగు కాల్వ పనులు, తాగునీటి పనులు, విద్యుత్ సమస్యలు, ఇతర మరమ్మత్తుల నిమిత్తం నిధులు అందజేసిన ఆయన గురువారం పనులను పరిశీలించారు. మార్చి మొదటి వారం వరకు లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వడం జరుగుతుందని, ఈలోపే ఇక్కడ మిగిలిపోయిన కార్యక్రమాలు అన్నిటిని పూర్తిచేసి సంసిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. షాద్ నగర్ పరిధిలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం గత ప్రభుత్వ హయాంలో మొదలై అప్పుడే పూర్తయింది. అయితే ఇక్కడ మిగతా మరమ్మత్తులు పనులు పూర్తి చేయడంలో జరిగిన జాప్యం, ఆ తరువాత ఎన్నికలు రావడంతో గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం పూర్తయి, లబ్ధిదారుల ఎంపిక జరిగినప్పటికీ పంపిణీ జరగలేదు.

గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇక్కడికి వచ్చిన అప్పటి మంత్రి కేసీఆర్ కొద్ది మందికి మాత్రమే పట్టాలు ఇచ్చారు. మిగతా వారికి ఎన్నికల తర్వాత ఇవ్వాలని నిర్ణయించారు. కానీ అన్యూహ్యంగా గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం, ఇక్కడ కూడా ఎమ్మెల్యేగా ఉన్న అంజయ్య యాదవ్ ఓటమికి గురి కావడంతో ఇల్లు పంపిణీ ఆగిపోయింది. కట్ చేస్తే..

**డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిధిలో సమస్యలు పూర్తి చేయడానికి ఆదేశాలు**

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ ఇక్కడ కాలువల వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, చాలా ఇండ్లు తలుపులు, కిటికీలు ఊడిపోయి శిథిలావస్థకు చేరడం, తాగునీటి వ్యవస్థ లేకపోవడం తదితర సమస్యలను అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇక్కడ సదుపాయాల కల్పన కోసం నిధులు మంజూరు చేశారు.

గత ఏడాది నుంచి పనులు కొనసాగుతున్నాయి. గత ఏడాది చివరలో ఇక్కడ తాగునీటి వ్యవస్థను కూడా ఎమ్మెల్యే స్వయంగా ప్రారంభించారు. ప్రస్తుతం ఆ పనులన్నీ చివరి దశలో ఉన్నాయి. అయితే గురువారం జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మార్చి మొదటి వారంలో ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులకు పంపిణీ జరుగుతుందని, ఈలోపు కచ్చితంగా పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పురపాలక చైర్మన్ అగునూరు బస్వం, వైస్ చైర్మన్ అందేమోహన్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

**తీరునున్న పేదవారి సొంత ఇంటి కల**

సొంత ఇల్లు ప్రతి ఒక్కరికి ఒక కల.. ఆ తల నెరవేర్చుకోలేని స్థాయి ఉన్న నిరుపేదలకు ప్రభుత్వాలు ఇండ్లు నిర్మించి ఇస్తున్నాయి.

ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒకవైపు ఇందిరమ్మ ఇల్లు, మరోవైపు డబల్ బెడ్ రూమ్ ఇండ్లతో లబ్ధిదారులకు డబల్ ధమాకా అన్నట్టుగా ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇల్లు పూర్తయి చేతికొచ్చే దశలో కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎటు తేలక పోవడం కొంత ఆందోళన మిగిల్చింది.

మొత్తానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేపట్టిన ఈ కార్యక్రమంతో పేదల సొంతింటి కల నెరవేరడం ఖాయమని పలువు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, వైస్ చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 19 :

తుర్కపల్లి మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని భూక్య లింగం నాయక్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు గురువారం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సదర్ జహంగీర్, ఖదీర్, నాయబ్ సదర్ షాదుల్లా, ముస్లిం సోదరులు జహంగీర్, యూసుఫ్, ఇమ్రాన్, ఉస్మాన్, యాకూబ్, మస్తాన్, రసూల్, అప్రోచ్, ఆసిఫ్, అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియాని వెంటనే అందుబాటులో ఉంచాలి



జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 19 :

రైతులకు సరిపడా యూరియాని వెంటనే అందుబాటులో ఉంచాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ ద్వారా రైతులకు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే యాప్ ను తీసివేసి పాత పద్ధతిలోనే యూరియాను ఇవ్వాలని అన్నారు. రైతుల ఖాతాలో రైతుబంధు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, పరమేష్ యాదవ్, సర్పంచులు సీతరాజు, పుట్ట సాయిలు, బద్దు నాయక్, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ సర్పంచ్ హరినాయక్, ఇమ్మడి మల్లప్ప, గుంటి శ్రీశైలం, నాయకులు రాజేష్ నాయక్, భాస్కర్ ,మహేష్, ఐలేష్, బిక్షపతి, యాదగిరి, కనకయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే టాలెంట్ టెస్ట్



జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 19 :

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించడం కోసమే టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలంటే వారిలో దాగి ఉన్న ప్రతిభ, పాటవాలను వెలికి తీసి వారిని ప్రోత్సహించడం కోసమే టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయిలో విజేతలుగా ప్రథమ స్థానం టిజిఎంఎస్ తుర్కపల్లిలో 9వ తరగతి విద్యార్థిని టీ.పల్లవి, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంధమాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి కే.మనోజు లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పరీక్ష రాసిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి, మండల ఫిజికల్ సైన్స్ ఫోరం ఇన్చార్జ్ బిక్షమయ్య, ఉపాధ్యాయులు వసంత, శ్రీనివాస్, నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు



జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 19 :

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు సీఎం కప్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయి సీఎం కప్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని గురుకుల పాఠశాలలో ఈనెల 9 నుండి 10 వరకు జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో బాలికలు ప్రథమ స్థానం, వాలీబాల్ బాలురు ప్రథమ స్థానం, కోకో బాలురు, బాలికలు ప్రథమ బహుమతి పొందినట్టు తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు గచ్చిబౌలిలో తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ఈనెల 20 నుండి 24 వరకు పాల్గొననున్నట్లు తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు కబడ్డీ టీంలో 8 మంది బాలికలు, ఒక బాలురు, మహబూబ్నగర్ జిల్లాలోని మక్తల్ లో జరిగే సీఎం కప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. నలగొండ జిల్లాలోని సీఎం కప్ రాష్ట్రస్థాయి జట్టులో ఇద్దరు బాలికలు ఒక బాలురు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను అభినందించారు.



## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరన

జయభేరి, డిండి :

డిండి మండలం కందుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మతాన్ని కాపాడుకుంటూ, పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, ధీశాలి, రాజనీతిజ్ఞుడు, పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహరాజ్ అని ఆయన కొనియాడారు.

## ఘనంగా చత్రపతి శివాజీ 396 జయంతి ఉత్సవాలు



జయభేరి, మేడిపల్లి :

జిహెచ్ఎంసి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఇందిరా నగర్ కాలనీ చౌరస్తాలో మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ (16301680) మహారాష్ట్రలోని శివనేరి కోటలో జన్మించిన గొప్ప మరాఠా యోధుడు, హిందూ స్వరాజ్య స్థాపకుడు. తల్లి జీజాబాయి ప్రేరణతో గెరిల్లా యుద్ధతంత్రాలు, అద్భుతమైన నాయకత్వ లక్షణాలతో మొఘలులను ఎదిరించి, రాయఘడ్ కేంద్రంగా సువిశాల సామ్రాజ్యాన్ని నెలకొల్పారు. 1674లో పట్టాభిషేకం చేసుకుని "ఛత్రపతి"గా ప్రజాపాలన చేశారు. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మేడిపల్లి మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ సెక్రెటరీ దండు రమేష్, బీసీ సంఘం జిల్లా నాయకులు కే ప్రమీల, బాపు రాజు, బి కే ఎం యు మండల అధ్యక్షులు భూతం ఐలయ్య, సిపిఐ పార్టీ మండల నాయకులు సోమరాజు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## కర్రెగట్టులో భారీ ఎన్ కౌంటర్

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 19 :

తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఉన్న కర్రెగుట్టలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురు కాల్పుల్లో అగ్రనేతలు హతమైనట్టు సమాచారం అందుతోంది. మార్చి 31 నాటికి మావోయిస్టులను పూర్తిగా అంతం చేయాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ దిశగానే చర్యలు వేగవంతం చేసింది. టార్గెట్‌కు ఇంకా నలభై రోజులే గడువు ఉన్నందున ఆపరేషన్ కగార్‌ను ముమ్మరం చేసింది. కర్రెగుట్టలో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారనే సమాచారం అందుకున్న బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. దీంతో అక్కడే ఉన్న మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.

# హిందూ ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్



- ఎలికట్ట గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 17:

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఎలికట్ట గ్రామంలో కటిక రమేష్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర యువ నాయకులు వంశీ కృష్ణ, శ్రీనివాస్ చారి, బాల్ రాజ్, సుధాకర్,లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఛత్రపతి శివాజీ మహారాజ్ లేకుంటే ఈ రోజు హిందూ ధర్మం బతికి ఉండేది కాదేమో సందేహం కలుగుతుందని, ఆ మహనీయుడి పోరాట ప్రతిమనే, ఈ రోజు ధర్మం బ్రతికిందని, ఈ దేశంలో హిందూ దేవాలయాల ధ్వంసం, హిందువులపైన దాడులు హిందూ అమ్మాయిల మాన ప్రాణాలకు రక్షణ లేని 1630 లో మొగలుల వెన్నులో వణుకు పుట్టించిన వీరుడు శివాజీ మహారాజ్ తన యుద్ధ నైపుణ్యం తో గెరిల్లా దళాలు ఏర్పాటు చేసి, హిందువులను సంఘటితం చేస్తూ సనాతన ధర్మానికి రక్షణగా నిలబడ్డాడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. తన తల్లి ఛత్రపతి శివాజీ నీ చిన్నతనం నుంచే తల్లి పాలతో పాటు ఉగ్గు పాలు పోసి దేశానికి ధర్మానికి రాజ్యానికి రక్షణగా ఒక యోధుని తయారు చేసిందని, నేటి తరం తల్లులు కూడా పిల్లలను అదే విధంగా పెంచాలని నేటి యువతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ నీ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఎలికట్ట గ్రామ యువకులు శివాజీ మహారాజ్ కి నివాళి అర్పించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సంజీవ యాదవ్, అచ్చగారి యాదయ్య, మల్లేష్ పూజారి, ఎంకనోళ్ల వెంకటేష్, కృపత్ రెడ్డి , నక్క సురేష్, ఆర్ల మహేష్, మల్లేష్, రామస్వామి, జి యాదయ్య, అంబటి శేఖర్, పురుగుల సురేష్, మంగలి శ్రీశైలం, బద్దుల లక్షయ్, ఆర్ల శ్రీశైలం, నక్క మదన్, కనుకుర్తి బాబు, ఆర్ల శ్రీధర్, శరణ్, కుంటి మహేష్, బోయినపల్లి సురేష్, గున్న సన్నీ, గుల్లి శివ ,నక్క అజయ్, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

జయభేరి, పీఏ పల్లి :

పీఏ పల్లి మండలం అంగడిపేట గేట్ వద్ద పార్టీ కార్యాలయంలో పీఏ పల్లి మండలం మేడారం గ్రామానికి చెందిన 10కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ 2సంవత్సరాల పాలనలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు. నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని అన్నారు.నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి అని తెలిపారు.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు. బోనస్ 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు. వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాఫీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్ అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, మాధవ రావు, స్థానిక సర్పంచ్ వెంకటయ్య, తోటకూరి పరమేష్, బొడ్డుపల్లి మహేందర్, వంగాల కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# విజయపురి కాలనీలో ముమ్మరంగా వరద కాల్వ పనులు

- కల్వర్టు నిర్మాణంతోనే శాశ్వత పరిష్కారం: అధికారులకు విన్నపం

**జయభేరి, మహేశ్వరం, ఫిబ్రవరి 19:**



మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని విజయపురి కాలనీ రోడ్డు నంబరు 2లో సాగుతున్న వరద నీటి పైపులైన్ పనులను శ్రీ రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత జీహెచ్ఎంసీ EE కార్తిక్, DE విజయ్, AE ప్రశాంతి, జలమండలి అధికారులు మేనేజర్ రాజు సివరేజ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, కాంట్రాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మరియు సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో పనుల పురోగతిపై చర్చించారు.

**డ్రైనేజీ సమస్యపై చర్చ :** విజయపురి కాలనీలోని 1, 2, 3 వీధుల నుంచి వస్తున్న డ్రైనేజీ సమస్యను జలమండలి (HMWS & SB) అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పైపులైన్ పనులతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు.

ప్రధానంగా విజయపురి కాలనీ రోడ్డు నంబరు 2 నుంచి ఎస్ఎల్ఆర్ కాలనీ మధ్య (కొత్తపేట నాగోలు ప్రధాన రహదారి) కల్వర్టు నిర్మిస్తేనే వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని



ఇంజనీరింగ్ అధికారులకు వివరించడం జరిగినది.

**కమిషనర్‌తో చర్చించి నిర్ణయం :** గతంలో అదనపు కమిషనర్‌గా పనిచేసిన ప్రస్తుత మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి ఈ సమస్యపై అవగాహన ఉందని, ఆయనతో సంప్రదింపులు జరిపి కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు.. కమిషనర్‌తో మాట్లాడి త్వరలోనే కల్వర్టు నిర్మాణానికి హామీ ఇచ్చారు.

**సమన్వయంతో పనులు :** జీహెచ్ఎంసీ, జలమండలి మరియు కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, రాజకీయ నాయకులు గట్ల రవీంద్ర, దుర్గాప్రసాద్ సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, కాలనీ వాసులు మహేందర్, సూర్య ప్రకాశ్, సందీప్ కృష్ణా రెడ్డి , అనూద్ కుమార్ , రాము , శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్య అంశాల విశ్లేషణ :** ప్రధాన సమస్య: విజయపురి కాలనీలో నిలిచిపోతున్న వరద నీరు మరియు డ్రైనేజీ ఉద్ధృతి.

**ప్రతిపాదిత పరిష్కారం:** ఎస్ఎల్ఆర్ కాలనీ మధ్యలో కొత్త కల్వర్టు నిర్మాణం.

**అధికారుల హామీ:** పైస్థాయి అధికారులతో చర్చించి కల్వర్టు నిర్మాణానికి నిధులు, అనుమతులు మంజూరు చేయించడం.

# శివాజీ స్ఫూర్తితో అందరూ దేశసేవలో పాలుపంచుకోవాలని పిలుపు

- మందాయిపల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు
- శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 19:**



మరాఠా యోధుడు, భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను గ్రేటర్ మున్సిపల్ పరిధిలోని మందాయిపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాగా మందాయిపల్లికి చెందిన కందుకూరి శ్రీకాంత్ గుప్తా ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, ఈ విగ్రహ ఆవిష్కరణకు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క సందీప్ గౌడ్ లు హాజరై శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక హనుమాన్ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ పౌరుషానికి నిలువెత్తు రూపం ఛత్రపతి శివాజీ అని, నరనరాల్లో హిందుత్వాన్ని నింపుకుని హైందవ స్వరాజ్య స్థాపనకు పోరాటం చేశారని గుర్తు చేశారు. నేటి యువత శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కోడిమెల ఉమా ఆంజనేయులు, సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మాజీ ఉప సర్పంచ్ దేవరశెట్టి రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు బోల్లబోయిన నాగమణి, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, నానిగళ్ళ హరి గోపాల్, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, మోత్కుల మల్లేష్‌యాదవ్, తడెం రాము, మన్నే బిక్షపతి, గురిజాల బాబు, సందని ఆనంద్, పంబలి అశోక్, అయ్యన్నగారి లక్ష్మారెడ్డి, ఇదిగాళ్ళ యేసుదాస్, బాణాల భూపాల్ రెడ్డి, చింతల మణిదీప్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంటం రాము, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్, మాజీ కౌన్సలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం

- రాష్ట్రంలో యూరియా యాప్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు

**జయభేరి, పీ ఏ పల్లి :**



రైతులు ఇబ్బంది పడుతున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది. రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వంలో చలనం లేదు. కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది. రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం. కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్తాయని కేసీఆర్ ఎప్పుడో అన్నారు. కేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని బాధపడుతున్నారు రైతులు. 2 లక్షల రుణమాఫీ అన్నారు, రుణమాఫీ పూర్తి గా చేయకుండా రైతులను మోసం చేసారు. 15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబందు ఎగొట్టారు. వడ్లకు 500 బోనస్ అని చెప్పారు దాని ఊసే లేదు. వ్యవసయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు. మహిళలకు 2500 ఏమయ్యాయి, తులం బంగారం ఎక్కడ పోయింది,ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైంది. ఫోన్ వాడడం సరిగ్గా తెలియని రైతులు ఆండ్రాయిడ్ ఫోన్లో ఫెర్టిలైజర్ ఈ యాప్ ని ఉపయోగించి ఓటీపీలు లాంటివి చేసి ఎలా యూరియాని బుక్ చేసుకోగలుగుతారు అని ప్రశ్నించారు. యూరియా యాప్ తో కాకుండా డైరెక్ట్ గా రైతులకు యూరియా అందించాలి. యూరియా యాప్ వల్ల రైతులు యూరియా విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ 90% మంది రైతులు ఫర్టిలైజర్ యాప్ ని వినియోగించుకోలేక పోతున్నారు. పీఏ పల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంగడిపేట గెట్ వద్ద నిర్వహించిన మహా రైతు ధర్నా కార్యక్రమంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి

**జయభేరి, మేడిపల్లి :**

విష్ణుపురి కాలనీలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద ఆయన జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, "శివాజీ మహారాజ్ పరిపాలనలో న్యాయం, సమానత్వం, ప్రజల సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి. మహిళల గౌరవం కాపాడటం, అన్ని మతాలను సమానంగా చూడటం, రైతులు–సైనికుల సంక్షేమంపై దృష్టి పెట్టడం ఆయన ప్రత్యేకత. కఠిన పరిస్థితుల్లో కూడా తెలివైన వ్యూహాలతో శత్రువులను ఎదుర్కొని స్వరాజ్యాన్ని స్థాపించారు. దేశభక్తి అంటే మాటల్లో కాకుండా కార్యాల్లో చూపించాలని ఆయన జీవితం మనకు బోధిస్తుంది" అని అన్నారు. "ప్రస్తుతం యువత శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ధైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని సమాజ సేవలో ముందుండాలి. దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వినాయక్, శ్రీను, నాగేశ్వర్, శ్యామ్, గోవింద్, అమర్, శ్రీకాంత్, కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా కొనుగోలు

**జయభేరి, మేడిపల్లి :**

తోకల గోపాల్ ఫిర్యాదు మేరకు, ఆయన తల్లి యశోద, బొడుప్పల్ గ్రామం, సర్వే నం. 56 & 57లో ఉన్న ప్లాట్ నం. 2, విస్తీర్ణం 310 చదరపు గజాలు గల భూమిని 2001 సంవత్సరంలో రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా కొనుగోలు చేసి అప్పటి నుండి వారి చట్టబద్ధ యాజమాన్యం, ఆధీనంలో ఉంచుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, 2025 సంవత్సరంలో శ్రీహరి అనే వ్యక్తి, యశోద జీవించి ఉన్నప్పటికీ, ఆమె పేరుతో తప్పుడు మరణ ధృవపత్రం, లీగల్ హెయిర్ ధృవపత్రం తయారు చేసి, పాచునూరి గీత ద్వారా తప్పుడు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (GPA)ను కాచాటి శ్రీహరి పేరిట ఎస్ఆర్ఓ, ఉప్పల్ కార్యాలయంలో నమోదు చేసినట్లు ఆరోపించబడింది. తదనంతరం, అదే ప్లాట్‌ను బొడుప్పల్‌కు చెందిన సునీత అనే మహిళకు సేల్ డీడ్ ద్వారా విక్రయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇట్టి కేసులో నిందితుడు కాచాటి శ్రీహరిని అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరచగా, ఆయనను న్యాయస్థాన ఉత్తర్వుల మేరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపించబడినది.



# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని బిజెపి దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి ఇంటి ఆవరణలో గురువారం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి కొండ ప్రశాంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రశాంత్ రెడ్డి ప్రసంగించారు. భారతదేశ యోధుడు రాజుమరాతా సామ్రాజ్యం శివాజీ మహారాజ్ చరిత్రను మార్చిన యోధుడు అని అన్నారు.శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర బిజెపి మండల అధ్యక్షుడు కే. కృష్ణంరాజు, రాష్ట్ర ఓబిసి కన్వీనర్ దేవన్నసాగర్, మండల ఉపాధ్యక్షుడు, అశోక్ సాగర్ , కొండ వెంకటేశ్వర్ రెడ్డి , సత్యనారాయణ, బంద్రవల్లి గ్రామ సర్పంచ్ ఒత్తుల వెంకటేష్ , రామంజి, కురుమయ్య, శ్రీశైలం చారి, రవి ,4వ కౌన్సిలర్ ఉమా రాజు, దొడ్ల శ్రీనివాస్ రెడ్డి, మాధవులు, రచల రాజు , అమరేందర్ రెడ్డి అనిల్, వాకిటి అంజి, టైల్స్ రాజు, కొండ హనుమంత్ రెడ్డి, హోటల్ అంజి, కృష్ణయ్య, తిమ్మన్న, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చక్రాపూర్ గ్రామపంచాయతీ కనకాపూర్ తండాలో గురువారం లక్ష్మీ శంకర్ నాయక్ కు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోపన్ పల్లిలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం గోపన్ పల్లిలో గురువారం శ్రీ చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఘనంగా నిర్వహణ



**జయభేరి, ఉప్పల్ :**

బీరప్పగడ్డ డివిజన్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా బీరప్పగడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) హాజరై కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం యువతకు ప్రేరణ. ఆయన ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు మనందరికీ ఆదర్శం. మన ప్రాంతంలో సౌహార్దం, ఐక్యతను కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి అని పేర్కొన్నారు. ర్యాలీ శాంతియుతంగా, ఉత్సాహభరితంగా జరిగింది. హిందూ, ముస్లిం సోదరులు సమానంగా పాల్గొని సామరస్యాన్ని చాటారు. మహిళలు, యువత మరియు స్థానిక ప్రజల చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం ఘన విజయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సునీల్, కిట్టు, అనిల్, సాయి, పండు, రాజు, పవన్, దత్తు, సంపత్, అమెరిక్, జునైద్, హైదరాబాద్, నూర్, మహమ్మద్, డివిజన్‌కు చెందిన మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కడుపుబ్బా నవ్వించి.. నెలకు సరిపడా ఆరోగ్యాన్నిస్తాం

'హే బల్‌వంత్' సినిమాను 650 స్క్రీన్స్‌లో విడుదల చేయబోతున్నాం. ఈ సినిమాపై మాకున్న నమ్మకానికి ఇదే నిదర్శనం. గురువారం సాయంత్రం నుంచే ప్రీమియర్లు మొదలవుతాయి. జిమ్‌లు, డైట్‌లు చేయాల్సిన పనిలేదు. ఒక్క మూడు గంటలు టైమ్ మాకిస్తే.. నెలకు సరిపడా ఆరోగ్యాన్ని మేం మీకిస్తాం..అందరూ హాయిగా వచ్చి నవ్వుకోండి' అని వంశీ నందిపాటి అన్నారు. సుహాస్, శివానీ నగరం జంటగా.. గోపీ అచ్చర దర్శకత్వంలో బి.నరేంద్రరెడ్డి నిర్మించిన చిత్రం 'హే బల్‌వంత్'. శుక్రవారం(నేడు) సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఈ చిత్రాన్ని బన్నీవాస్‌తో కలిసి విడుదల చేస్తున్న వంశీ నందిపాటి పై విధంగా స్పందించారు. ఇది తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ రిలీజ్ అనీ, ఈ సినిమాకు ఈ స్థాయి తీసుకొచ్చిన వంశీ నందిపాటికి కృతజ్ఞతలనీ, 'హే బల్‌వంత్'లో సుహాస్ 2.ఓ ని చూస్తారని హీరో సుహాస్ నమ్మకం వెలిబుచ్చారు. 'ఈ సినిమా రిలీజ్‌కు ముందు అన్నీ శుభశకునాలే కనిపిస్తున్నాయి. కొత్తదనంతో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. ఈ సినిమాతో సుహాస్ నెక్స్ట్ ఫేజ్‌కు వెళ్లబోతున్నాడు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో తను అందర్నీ ఆకట్టుకుంటాడు. తెలుగు సినిమాల్లో 'హే బల్‌వంత్' ఓ మెమొరబుల్ మూవీ కాబోతున్నది' అని సీనియర్ నటుడు నరేష్ అన్నారు.

# సుకుమార్ సినిమా అలా మిస్సయ్యింది



సంగీత సంచలనం దేవిశ్రీప్రసాద్ 'ఎల్లమ్మ' చిత్రంతో హీరోగా తెరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. నిజానికి దేవిశ్రీని హీరోగా పరిచయం చేసేందుకు చాలా ఏళ్లుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కానీ వచ్చిన అవకాశాలన్నింటినీ ఆయన సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చారు. అయితే.. 'ఎల్లమ్మ' కంటే ముందు ఓ దర్శకుడి డైరెక్షన్‌లో మాత్రం ఆయన హీరోగా నటించేందుకు సిద్ధపడ్డారు. ఆ దర్శకుడే సుకుమార్. అనుకోని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ ట్రాక్ ఎక్కలేదు. ఈ విషయం గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో దేవిశ్రీప్రసాద్ మాట్లాడుతూ 'నిజానికి సుకుమార్ దర్శకత్వంలోనే నేను హీరోగా పరిచయం కావాలి. ఇది 'నాన్నకు ప్రేమతో' సినిమాకు ముందు మాట. సుకుమార్‌కీ, నాకూ మధ్య ఉన్న స్నేహాన్ని దృష్టిలో పెట్టుకొని నన్ను నటుడిగా పరిచయం చేయాలని సుకుమార్ భావించారు. కానీ, అదే టైమ్‌లో మా నాన్న కాలం చేశారు. దాంతో ఆ ఆలోచనపై దృష్టిపెట్టలేకపోయా. సుకుమార్ కూడా ఆ ఆలోచనని విరమించారు' అంటూ గుర్తు చేసుకున్నారు. ఇక 'ఎల్లమ్మ' సినిమా గురించి చెబుతూ 'నెలకు పదిరోజులు డేట్స్ ఇస్తే చాలు.. దానికి తగ్గట్టు షెడ్యూల్ ప్లాన్ చేసుకుంటాం. మిగతా టైమ్‌లో నువ్వు మ్యూజిక్ చేసుకోవచ్చన్నారు దిల్‌రాజు. అంతపెద్ద నిర్మాత అడగటంతో కాదనలేకపోయాను. మ్యూజిక్ డైరెక్టర్‌గా నా తొలి సినిమా 'దేవి'. అది అమ్మవారి కథ. హీరోగా నా తొలి సినిమా 'ఎల్లమ్మ'. ఇదీ అమ్మవారి కథే. అందుకే చాలా ఆనందంగా ఉంది.' అంటూ సంతోషం వెలిబుచ్చారు దేవిశ్రీ. 'బలగం'ఫేం వేణు యల్దెండి దర్శకత్వంలో రూపొందనున్న ఈ గ్రామీణ తెలంగాణ కథలో దేవిశ్రీప్రసాద్ రంగస్థల కళాకారుడిగా నటించనున్నారు. పాత్ర రీత్యా పలు గెటప్పుల్లో ఆయన కనిపిస్తారు.

# అతనంటే చిన్నప్పటి నుంచి పిచ్చి ఇష్టం..



సినిమా కెరీర్ విషయానికి వస్తే, సుప్రీత మంచి స్క్రిప్ట్‌లు లభిస్తే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించడానికి కూడా సిద్ధంగా ఉన్నానని తెలిపింది. నటీనటులు కూర్చుని "ఎంత మంచి సినిమా, ఈ అమ్మాయి ఎంత బాగా చేసింది" అనిపించుకోవడమే తన లక్ష్యం అని తెలిపింది సుప్రీత. ఎన్టీఆర్ జూనియర్, పవన్ కళ్యాణ్ వంటి స్టార్ హీరోలకు సిస్టర్ పాత్రలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని.. అయితే, విజయ్ దేవరకొండ, అఖిల్ అక్కినేనిలకు మాత్రం సిస్టర్‌గా నటించనని సరదాగా చెప్పుకొచ్చింది. అఖిల్‌పై చిన్ననాటి అభిమానం ఉందని తెలిపింది. నాగార్జున గారిని కలిసినప్పుడు చాలా గొప్పగా మాట్లాడారని, అఖిల్ సినిమాల్లోకి రాకముందు సీసీఎల్‌లో ఆడేప్పటి నుంచే తనకు ఇష్టమని సుప్రీత తెలిపింది. పవన్ కళ్యాణ్, విరాట్ కోహ్లీలను కలిస్తే తన గుండె ఆగిపోతుందేమోనని సరదాగా తెలిపింది. తన శరీరంలో మొత్తం ఏడు టాటూలు ఉన్నాయని సుప్రీత చెప్పుకొచ్చింది. వాటిలో తల్లిదండ్రుల కోసం, సన్ సెట్, ఓం, తండ్రి మరణించిన తేదీ, కర్మ, రోజ్, ఈవిల్ ఐ వంటివి ఉన్నాయి. తన తల్లి వెంకటేశ్వర స్వామి పాదాలను టాటూగా వేయించుకున్నారని కూడా చెప్పుకొచ్చింది సుప్రీత. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

# అప్పట్లో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేసింది..



చాలా మంది లైఫ్ లో సోషల్ మీడియా అనేది ఒక పార్ట్ అయిపోయింది. ఫోను వాడకుండా ఎవ్వరూ ఉండలేరు.. ఉదయం లేవడమే ఆలస్యం ఫోన్ పట్టుకొని రీల్స్ చేస్తూ గడిపేస్తున్నారు. ఇప్పుడు చాలా బెటర్ ఇన్‌స్టాగ్రామ్ తో సరిపెట్టేస్తున్నారు. అప్పట్లో టిక్ టాక్ అనేది ఇండియాను షేక్ చేసింది. టిక్ టాక్ వీడియోలు చేసి చాలా మంది పాపులర్ అయ్యారు. అలాగే టిక్ టాక్ పిచ్చి వల్ల చాలా మంది ప్రాణాలు కూడా కోల్పోయారు. దాంతో టిక్ టాక్ బ్యాన్ చేశారు. కానీ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్ పుణ్యమా అని మళ్లీ ఈ రచ్చ మొదలైంది. చాలా మంది ఇన్‌స్టా రీల్స్ వల్ల పాపులర్ అవుతున్నారు. చిన్న వీడియోతో అప్పట్లో టిక్ టాక్ ను షేక్ చేసింది. అప్పట్లో విపరీతంగా ట్రెండ్ అయ్యింది ఆ అమ్మాయి వీడియోలో.. తన క్యూట్ నెస్ తో టిక్ టాక్ యూజర్స్ ను ఆకట్టుకుంది. అయితే ఈ అమ్మాయి ఇప్పుడు ఎలా ఉంది అంటూ కొంతమంది సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆ అమ్మాయి ఓల్డ్ వీడియోను మరోసారి షేర్ చేయగా.. ఆమె ఎవరు అనేది కొంతమంది కామెంట్స్ చేస్తున్నారు. కొంతమంది నెటిజన్స్ ఆ అమ్మాయి ఎవరు.? ఇప్పుడు ఎలా ఉంది.? అంటూ కామెంట్స్ చేయగా.. మరికొంతమంది నెటిజన్స్ ఆమె డీటైల్స్ కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఆ అమ్మయి పేరు ప్రీతీ పగడాల అని.. ఆమె ఇన్‌స్టా ఐడీని కామెంట్స్ లో షేర్ చేస్తున్నారు. ఇంతకూ ఈ ప్రీతీ పగడాల ఎవరు అంటూ.. ఈ అమ్మడు ఏదో కోడి గుడ్డు మోటివేషన్ అంటూ వీడియోలు చేసేది. అలాగే రీల్స్ చేసి పాపులర్ అయ్యింది. ఆతర్వాత హీరోయిన్ అయ్యింది. ఇటీవలే పతంగ్ అనే సినిమా చేసింది. తన అందంతో.. క్యూట్ ..క్యూట్ మాటలతో నెటిజన్స్ ను ఆకట్టుకుంది ప్రీతీ. అయితే ఆ టిక్ టాక్ అమ్మాయి.. ఈ అమ్మాయి ఒక్కరే అని కొందరు అంటుంటే.. కాదు ఆమె వేరు.. ఈమె వేరు అని మరికొందరు అంటున్నారు. అవునో కాదో మీరే చూసి చెప్పండి.

# 'ది కేరళ స్టోరీ 2' విడుదల ఆపాలంటూ పిటిషన్.. నిర్మాతలకు హైకోర్టు నోటీసులు




త్వరలో విడుదల కానున్న 'ది కేరళ స్టోరీ 2 గోస్ బియాండ్' చిత్రాన్ని వివాదాలు వీడటం లేదు. ఈ చిత్ర విడుదలను ఆపేయాలంటూ కేరళ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం చిత్ర నిర్మాతలు, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖతోపాటు, కేంద్ర సెన్సార్ బోర్డుకు నోటీసులు జారీ చేసింది. 'ది కేరళ స్టోరీ 2 గోస్ బియాండ్' చిత్రం ఈ నెల 27న విడుదల కావాల్సి ఉంది.

అయితే, ఈ చిత్రాన్ని విడుదల కాకుండా ఆపాలంటూ కేరళకు చెందిన బయాలజిస్ట్ శ్రీదేవ్ నంబూద్రి హైకోర్టులో గురువారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ చిత్ర టీజర్ తనను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.

ఈ చిత్ర టీజర్ ప్రకారం కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు పెళ్లి కాని యువతులు టెర్రరిస్టుల ట్రాప్‌లో పడతారని, ఇందుకోసం ప్రేమను ఆయుధంగా వాడి జనాభాలో మార్పుల్ని తీసుకొస్తున్నట్లుగా చూపించారని పిటిషనర్ శ్రీదేవ్ పేర్కొన్నారు. అలాగే ఇందులో నటీనటులు పలికిన మాటలు శాంతి భద్రతల్ని దెబ్బతీసేలా ఉన్నాయని పిటిషనర్ వాదించారు.

ఈ తరహా చిత్రీకరణ ప్రజల్లో విద్వేషాన్ని రెచ్చగొడుతుందని, మత ఘర్షణలకు దారి తీస్తుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. అందుకే సినిమా విడుదలపై నిషేధం విధించాలని కోరారు.

ఈ చిత్రంపై కేరళ సీఎం పినరయి విజయన్ స్పందించారు. దీన్ని విద్వేష, దురుద్దేశపూర్వక సినిమాగా ఆయన అభివర్ణించారు. ఇప్పటికే ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది. దీనికి సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ చిత్రానికి కామాఖ్య నారాయణ్ దర్శకత్వం వహించారు. సన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా 'ది కేరళ స్టోరీ 2 గోస్ బియాండ్'ను నిర్మించారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**